

# చీకటి వెలుగు

సామాజిక రాజకీయ అధ్యాత్మిక సాయంకాలపు దిన పత్రిక

నల్లగొండ, హైద్రాబాద్ | సంపుటి : 19 | సంచిక :133 | ఎడిటర్ : కంది సూర్యనారాయణ | 30-09-2026 బుధవారం | పేజీలు : 4 | వెల : రూ. 3



చీకటి వెలుగు దినపత్రిక
भास्कर वाणि दिन पत्रिका
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జీలు, ఫొటోగ్రాఫర్లు,
నియోజకవర్గ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు,
డీటీపి ఆపరేటర్లు కావలెను
ఎడిటర్ :
కంది సూర్యనారాయణ
సెల్ : 9848052327


## వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు

# ఐక్యంగా పోరాడాలి

**: భట్టి విక్రమార్క..**



**న్యూఢిల్లీ:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత–ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత–ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక - మిగతా3లో



## ఆ పోలీసులను

# గుర్తించండి

**డీజీపీకి హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్:**తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసులను గుర్తించండని డీజీపీకి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసులపై తీసుకునే చర్యల రిపోర్టును స్పీకర్ ముందు ఉంచండని ఆదేశించింది. మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఎక్కడా ఆధారాలు లేవని హైకోర్టు తేల్చి చెప్పింది.

## ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలు



**హైదరాబాద్, సెప్టెంబర్ :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ), కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోనుంది. ఇందుకోసం ఆర్మీలోని ఇంజినీరింగ్ అధికారుల సహాయాన్ని సర్కార్ కోరింది. దీనిపై స్పందించిన ఆర్మీ ప్రధాన కార్యాలయం.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లు రాష్ట్రానికి పంపించింది. డిప్యుటేషన్‌పై ముగ్గురు అధికారులను తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పర్యవేక్షణకు ఒక ఆర్మీ అధికారి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ఇద్దరు ఆర్మీ అధికారులను తీసుకోనున్నారు. ఇటీవల ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. ఎస్ఎల్‌బీసీ సాంకేతిక సవాళ్లపై ఆర్మీ చీఫ్‌తో చర్చించారు. కల్నల్ పరీక్షిత్ మెహ్రా సేవలతో - మిగతా3లో

## నాతో పెట్టుకుంటే ఆధారాలు

# బయటపెడతా..

- కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్
- కేటీఆర్ వ్యాఖ్యలపై టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆగ్రహం
- కేసీఆర్‌పై పార్టీ వైఫల్యాలు నెడుతున్నారంటూ విమర్శలు
- కేటీఆర్ తీరు పార్టీ వ్యతిరేకం కాదా అంటూ నిలదీత
- ఫామ్‌హౌస్‌లు, క్విడ్ ప్రో కోపై ఆరోపణలు
- రైతు, మహిళ పట్ల వ్యాఖ్యలపై కేటీఆర్‌పై విమర్శలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వైఫల్యాలను, చేతగానితనాన్ని కేసీఆర్‌పై నెట్టడం ఏంటని ప్రశ్నించారు. గుంటనక్క మైండ్‌గేమ్‌లో పడి పార్టీ అధినేతనే తప్పుబడుతున్నారని మండిపడ్డారు. తనతో పెట్టుకోవద్దని, నిర్దిష్టమైన ఆధారాలతో అన్ని విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే సీఎం అని కేసీఆర్ చెప్పడం వల్లే సమస్యలు తమ వరకు రాలేదని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్లు పార్టీ వైఫల్యాలను - మిగతా3లో

## అధికారంలో లేకున్నా

# తగ్గని జోరు..

**బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:**తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ.16.4 కోట్ల విరాళాలు అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెరగడం గమనార్హం.సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తల నుంచి భారీగా విరాళాలు అందుతాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, - మిగతా3లో

## 'ప్రతిపక్షాలు విచ్ఛిన్నకర రాజకీయాలు మానుకోండి'



**రాజన్న సిరిసిల్ల:** రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలపై ఒక్క రూపాయి పన్నుల భారం వేయకుండా ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని పరుగులు తీయిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి "ఛలో సిరిసిల్ల" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, - మిగతా3లో

## ఉత్తర, దక్షిణ భారతదేశంపై సీఎం రేవంత్ చేసిన

# వ్యాఖ్యలతో వివాదం

- రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్.. జాతీయ రాజకీయాల్లో దుమారం
- తాము ద్రావిడులమని, శివభక్తులమని.. ఉత్తరాది వారు ఆర్యులని, రామభక్తులని వ్యాఖ్య
- హిందువులను విడదీసేందుకే రేవంత్ మాట్లాడుతున్నారని బీజేపీ ఆరోపణ
- రాహుల్ గాంధీ ఆదేశాలతోనే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని బీజేపీ విమర్శ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.

**ఏం జరిగిందంటే..!**

జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే 'జై శ్రీరామ్' అని ఎందుకు అంటారని, అదే తరహాలో 'హర హర మహాదేవ్' అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు. "మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



**తీవ్రంగా స్పందించిన బీజేపీ**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా - మిగతా3లో

## యుద్ధం వస్తే క్షిపణుల కొరత రాకుండా..

# భారత్ కీలక నిర్ణయం!

- క్షిపణుల తయారీలోకి ప్రైవేట్ కంపెనీలు
- ప్రతి వ్యవస్థకు ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములు
- యుద్ధ సమయంలో ఉత్పత్తికి ప్రత్యామ్నాయం
- డీఆర్‌డీవో టెక్నాలజీ బదిలీకి అనుమతి
- సరఫరా సమయం మెరుగుపడొచ్చని నివేదిక



యుద్ధ సమయంలో ఆయుధాల కొరత ఏర్పడితే ఎంత అధునాతన క్షిపణులు ఉన్నా ప్రయోజనం ఉండదు. అందుకే భారత్ క్షిపణుల తయారీలో కీలక మార్పు చేస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలను కూడా తీసుకొస్తోంది. ప్రతి క్షిపణి వ్యవస్థకు కనీసం ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములు ఉండేలా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రణాళిక వేస్తోంది. దీంతో యుద్ధ సమయంలో ఒకే సంస్థపై ఆధారపడే పరిస్థితి తగ్గనుంది.

**ప్రైవేట్ కంపెనీలకు టెక్నాలజీ**

ఆగస్టులో రక్షణ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంప్రదాయ క్షిపణి వ్యవస్థలకు సంబంధించిన డీఆర్‌డీఓ టెక్నాలజీలను అర్హత ఉన్న భారతీయ రక్షణ కంపెనీలకు బదిలీ చేసేందుకు అనుమతించింది. ప్రైవేట్ సంస్థలు టెక్నాలజీ బదిలీ కోసం పోటీ పడొచ్చు. అలాగే డెవలప్‌మెంట్-కమ్-ప్రొడక్షన్ పార్ట్‌నర్స్' (డీసీపీపీ)గా గుర్తింపు పొందితే క్షిపణుల తయారీలో ప్రధాన వ్యవస్థల సమీకరణ బాధ్యతలు చేపట్టొచ్చు.

**పోటీతో ధరలు, డెలివరీపై ప్రభావం**

ఇప్పటివరకు డీఆర్‌డీఓ రూపొందించిన క్షిపణులను ప్రధానంగా ఎంపిక చేసిన ప్రభుత్వ రంగ సంస్థలే ఉత్పత్తి చేసేవి. ఇందులో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) కీలకంగా ఉంది. ఇప్పుడు ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం ఇవ్వడంతో పోటీ పెరగనుంది. దీని వల్ల ధరల నిర్ణయం, సరఫరా సమయం, ఉత్పత్తి సామర్థ్యంలో మెరుగుదల రావొచ్చని నివేదిక పేర్కొంది.

**యుద్ధ సమయంలో ఉత్పత్తే కీలకం**

దీర్ఘకాలిక యుద్ధంలో క్షిపణులను వేగంగా తయారు చేసి సరఫరా చేయగల సామర్థ్యం కీలకమని నివేదిక తెలిపింది. ప్రతి వ్యవస్థకు ఇద్దరు ఉత్పత్తి భాగస్వాములను ఏర్పాటు చేయడం ద్వారా ఒక సంస్థలో సమస్య వచ్చినా మరో సంస్థ నుంచి తయారీ కొనసాగించే అవకాశం ఉంటుంది. అయితే ప్రైవేట్ రంగం రావడం ప్రభుత్వ రంగాన్ని పక్కన పెట్టడం కాదని నివేదిక స్పష్టం చేసింది. బీడీఎల్‌కు క్షిపణుల తయారీలో అనుభవం, మౌలిక వసతులు, నైపుణ్యం, సరఫరాదారుల నెట్‌వర్క్ ఉన్నాయని పేర్కొంది.

**ఇక పోటీ తప్పనిసరి**

డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన క్షిపణులను తయారు చేసే హక్కు ఇకపై ప్రభుత్వ రంగ సంస్థలకు ఆటోమేటిక్‌గా దక్కదు. దీంతో గతంలో ఉన్న కేటాయింపు విధానానికి బదులుగా పోటీకి అవకాశం ఏర్పడింది.

# సంపాదకీయం

## తెరపైకి సూట్ కేసు పార్టీలు

ఇప్పటి వరకు సూట్ కేసు కంపెనీలనే చూశాము... ఇప్పుడు సూట్ కేసు పార్టీలు కూడా వచ్చేవాయి..కాగితాలకే పరిమితమైన కొన్ని పార్టీలకు విరాళాల రూపంలో వందల కోట్ల నిధులు అందుతున్న విషయం మూడు వారాల కిందట వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సీఐడీ క్రైమ్ పోలీసులు తాజాగా ఇటువంటి పార్టీలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గుజరాత్‌లోని ఆరు చిన్న పార్టీలు 2023–24లో 1700 కోట్ల రూపాయల విరాళాలు అందుకున్నట్టు పరిశోధనలో తేలింది. ఈ మొత్తం బీజేపీ మినహా అన్ని జాతీయ పార్టీల మొత్తం ఆదాయానికి కంటే ఎక్కువ.భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 173 సెక్షన్ ప్రకారం ఈ రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశారు.ఆదాయపు పన్ను శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఆరు పార్టీల్లో కనీసం మూడింటిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి.భారతీయ నేషనల్ జనతా దళ్, గరీబ్ కల్యాణ్ పార్టీ, స్వతంత్ర అభివ్యక్తి పార్టీలపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. స్థానిక గుజరాతీ వార్తా పత్రికల ప్రకారం సత్యవాది రక్షక్ పార్టీ అనే నాల్గో పార్టీపై కూడా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అయితే దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ వద్ద లేకపోవడంతో నిర్ధరించలేకపోతోంది.'ఈ కేసులో రెండు పార్టీలు అహ్మదాబాద్‌కు చెందినవికాగా, మరొకటి గాంధీనగర్‌కు చెందింది' అని గాంధీనగర్ సీఐడీ క్రైమ్ విభాగం అధికారి ఒకరు చెప్పారు.ఈ కేసులో అరెస్టులు ఏమైనా జరిగాయా అని అడగగా, ' ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు, దర్యాప్తు కొనసాగుతోంది' అని చెప్పారు. గాంధీనగర్ కేంద్రంగా నడుస్తున్న భారతీయ నేషనల్ జనతా దళ్, దానితో సంబంధం ఉన్న నలుగురిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసింది.ఈ పార్టీ 2019–20 నుంచి 2024–26 వరకు 1,143 కోట్ల నిధులు అక్రమ పద్ధతిలో స్వీకరించిందని, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అభియోగాలు మోపారు."నిందితులంతా కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి వాటినే అసలైన పత్రాలుగా పేర్కొంటూ తప్పుడు విరాళాల నివేదికలను(ఫారం 24ఏ) ఎన్నికల సంఘానికి సమర్పించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్లరూపాయల నష్టం వాటిల్లిందని" ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు."ఈ కేసులో నిందితులు కుట్రపూరితంగా బోగస్ విరాళాలు చూపించి మోసానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. పన్నులు ఎగవేసే లక్ష్యంతో కమిషన్ ఏజెంట్ల ద్వారా నిధులు సేకరించి ఆర్టీజీఎస్ బ్యాంకింగ్ ఛానల్ ద్వారా ఐదు బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది""విరాళ దాతలకు నకిలీ డొనేషన్ స్లిప్స్, డబ్బులు డిపాజిట్ చేసినట్టు నకిలీ రసీదులు నిందితులు అందజేసేవారు. దీంతో ఆ దాతలకు ఆదాయపు పన్ను చట్టంలోని 80జీజీబీ, 80జీజీసీ కింద తప్పుడు మార్గంలో వంద శాతం పన్ను మినహాయింపును పొందే అవకాశం లభించేది" అని పోలీసులు తెలిపారు.బీఎన్‌జేడీ జాతీయ అధ్యక్షుడు గజేరాతో పరిశోధనలో భాగంగా మాట్లాడినప్పుడు తాము ఏ తప్పు చేయడం లేదని చెప్పారు.'పార్టీ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవడానికి లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది' అని పేర్కొన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 2023–2025 మధ్య 519 కోట్ల రూపాయల మోసానికి పాల్పడినట్టు పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, అవే అసలైనవిగా భారత ఎన్నికల సంఘానికి నివేదికలను సమర్పించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 150 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఆ పార్టీకి వచ్చిన మొత్తం నిధుల్లో ఇది 30 శాతానికి సమానం. దీంతో ఆ పార్టీపై, ఆపార్టీతో కలిసి పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసం, విశ్వాస ఘాతుకానికి పాల్పడిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అహ్మదాబాద్‌లోని నరోదా ప్రాంతంలో మహావీర్ నగర్ కల్యాణ్ మిల్‌కు ఎదురుగా ఉన్న షాప్ నెంబర్ 2లో స్వతంత్ర అభివ్యక్తి పార్టీ కార్యాలయం ఉంది.స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి చెందిన పన్ను సలహాదారుడు మెహుల్ కుమార్ మహేష్ కుమార్ ఖాత్రీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర పర్షోత్తం తివారీ, చార్టర్డ్ అకౌంటెంట్ మయూర్ సింగ్ రాథోడ్‌తోపాటు ఇతర కార్యనిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.విరాళాలు తిరిగి ఇచ్చినట్టు చెప్పుకుంటున్న మెహుల్‌కుమార్ మహేష్‌కుమార్ ఖాత్రి మొబైల్ ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లో విరాళాలు ఇచ్చిన రాజకీయ నాయకుల పేర్లు లభించినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ జాబితాలో స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి లభించిన నకిలీ విరాళాల వివరాలు ఉన్నాయి.ప్రాథమిక దర్యాప్తులో నిందితుల నుంచి తీసుకున్న వాంగ్మూలాల ద్వారా అతిపెద్ద, వ్యవస్థాగత రాజకీయ విరాళాల కుంభకోణం బయటపడింది" అని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.ఈ స్వతంత్ర అభివ్యక్తి పార్టీ దేశంలోని వివిధ పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్కు లేదా బ్యాంకింగ్ బదిలీ ద్వారా రాజకీయ విరాళాలను స్వీకరించింది. ఈ విరాళాల ఆధారంగా సెక్షన్ 80 జీజీబీ ప్రకారం చాలా మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో పన్ను మినహాయింపు పొందారు. 8 నుంచి 9 శాతం కమీషన్‌గా తీసుకున్న తర్వాత మిగతా సొమ్మును క్యాష్ రూపంలో విరాళం ఇచ్చిన వారికి అందజేస్తారు." అని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని, కేవలం కమీషన్ల కోసం, తప్పుడు లెక్కల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు స్వతంత్ర అభివ్యక్తి పార్టీ అధ్యక్షుడు సురేంద్ర తివారీ వాంగ్మూలం ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.సురేంద్ర తివారీ నేతృత్వంలోని పార్టీ 2023–24లో 219 కోట్ల రూపాయలను విరాళాల రూపంలో స్వీకరించారు. పార్టీకి వచ్చిన విరాళాల గురించి తనకు తెలియదని, సీఏ, మయూర్ సింగ్ తనను తప్పుదారి పట్టించారని సురేంద్ర తివారీ చెప్పారు.ఈ ఆరోపణలను మయూర్ సింగ్ ఖండించారు. తాను ఏ పార్టీనీ నడపడం లేదని, వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం వద్ద ట్యాక్స్ ఫైలింగ్ మాత్రమే చేస్తున్నట్టు చెప్పారు. అందులో న్యూ ఇండియన్ యూనైటెడ్ పార్టీ కూడా ఉందని పేర్కొన్నారు.'అంతా ఒకేరకమైన మనుషులే, మీకు అర్థమవుతోంది కదా, ఇక్కడ పార్టీలు ఇళ్లలోనే నడుస్తాయి'అని ఆయన అన్నారు.స్వతంత్ర అభివ్యక్తి పార్టీసహా సురేంద్ర తివారీ, మయూర్ సింగ్, మెహుల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ, అందులో పని చేస్తున్న 8 మందిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు పెట్టింది. ఈ పార్టీ అహ్మదాబాద్‌లోని నానా చిలోదా ప్రాంతం ఉన్న శ్రీనాథ్ షాపింగ్ సెంటర్ ఏ–203లో నడుస్తోంది.ఈ పార్టీ 2022– 2026 మధ్య 206 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నిధులు స్వీకరించి అక్రమాలకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.దీని వల్ల కూడా ప్రభుత్వ ఖజానాకు 62 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇది ఆ పార్టీ స్వీకరించిన మొత్తం నిధుల్లో 30 శాతం. దీంతో ఆ పార్టీ, ఆ పార్టీలో పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసానికి పాల్పడారనే కేసు నమోదు అయ్యింది.గరీబ్ కల్యాణ్ పార్టీ అక్రమ విరాళాలు స్వీకరించించినట్టు సేకరించిన గణాంక సమాచారం ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఆ పార్టీ కార్యాలయంలో తనిఖీలు చేసింది. దీని ఆధారంగా లభించిన ఆధారాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు."ప్రాథమిక దర్యాప్తు, నిందితులు వాంగ్మూలాల ఆధారంగా ఇది భారీ, వ్యవస్థీకృతమైన నకిలీ విరాళాల కుంభకోణమని చెప్పవచ్చు. ఈ కుంభకోణంలో భాగంగా దేశంలోనే అధిక పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్స్, బ్యాంక్ ఛానల్స్ ద్వారా రాజకీయ విరాళాలు స్వీకరించారు.ఈ విరాళాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80జీజీబీ ప్రకారం అక్రమమార్గంలో పన్ను మినహాయింపులు పొందారు.ఆ తర్వాత, ఆ నిధులు దశలవారీగా రెండు నకిలీ కంపెనీలకు (మెస్సర్స్ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్, మెస్సర్స్ జలరామ్ ఎంటర్‌ప్రైజెస్) బదిలీ అయ్యాయి. చివరిగా ఆ నిధుల నుంచి 5 నుంచి 7 కమీషన్ మినహాయించుకున్నారు. మిగతా సొమ్మును దాతలకు క్యాష్ రూపంలో ఇచ్చేశారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోయినా కేవలం నకిలీ ఎంట్రీలు, కమీషన్ల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నీరజ్ క్షత్రియ, కోశాధికారి ధీరజ్ క్షత్రియ అంగీకరించారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు."దేశవ్యాప్తంగా వివిధ పన్ను చెల్లింపుదారుల నుంచి చెక్స్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా విరాళాలు వచ్చాయి. దీని కోసం వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. వీటి ఆధారంగా పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో 100 శాతం మినహాయింపును క్లెయిమ్ చేసుకోగలిగారు. ఇది పన్ను ఎగువేతకు వీలు కలిగించింది.గరీబ్ కల్యాణ్ పార్టీ చెల్లుబాటు అయ్యే వోచర్లు, బిల్లులు, ఖాతాలు నిర్వహించడం లేదని విచారణలో తేలింది" అని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.ఈ పార్టీ 2023–24 మధ్య 138 కోట్ల విలువైన విరాళాలు స్వీకరించింది. ఇప్పుడు నీరజ్ కుమార్, ఆయన సోదరుడు ధీరజ్ కుమార్ సహా ఆరుగురిపై కేసు నమోదు అయ్యింది.

## కొంగర కుర్దు భూములు

# రైతులకే దక్కాలి:కవిత

**హైదరాబాద్:**రంగారెడ్డి జిల్లా కొంగరకుర్దు – ఏ గ్రామ భూ బాధితులతో కలిసి తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం నిర్వహించారు.కవిత మాట్లాడుతూ కొంగరకుర్దు– ఏ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ భూ మాఫియా నడుస్తోంది. ఆ భూములు రైతులకే దక్కాలి. అధికార, ప్రతిపక్ష ముఖ్య నాయకులు వక్ఫ్ భూములు కొట్టేస్తున్నారు. నమస్తే తెలంగాణ, సాక్షిలో ఒక్క రోజు వార్తలు రాసి బీఆర్ఎస్ ముఖ్య నేత ఒత్తిడితో కబ్జా బాగోతాన్ని పక్కన పెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆర్గనైజ్డ్ గా భూ మాఫియా పెద్ద ఎత్తున భూములు కబ్జా పెడుతోందని అన్నారు. కొంగరకుర్దులో ఉన్న 580 ఎకరాల వక్ఫ్ భూమిలో ఇప్పటికే 150 ఎకరాలు భూ మాఫియా చెరలోకి వెళ్లిపోయింది. కొంగరకుర్దులోని సర్వే నంబర్లు 2 నుంచి 400 వరకు ఉన్న 580 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు చెందుతుందని 2007లోనే గెజిట్ ఇచ్చి 22ఏ లో చేర్చారు. 2022లో ఈ భూములపై మాఫియా కన్ను పడింది.. ఒక రైతు 58 ఎకరాల్లో పంటలు సాగు చేస్తే మూడు జేసీబీలతో ఆ పంటను ధ్వంసం చేసి లే అవుట్ చేశారు. బిహార్, ఉత్తర ప్రదేశ్ లో ఎంతటి దౌర్జన్య పరమైన రాజ్యం సాగుతుందో కొంగరకుర్దులో అంతే దౌర్జన్యం గా రైతులు సాగుచేసుకుంటున్న భూములు లాక్కున్నారు. భూ మాఫియా ఆగడాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా కనీసం కేసులు కూడా నమోదు చేయడం లేదు. కొంగరకుర్దు గ్రామంతో సంబంధం లేని వారి పేర్లతో ఓ ఆర్ సీ లు సృష్టించి వాటితో కోర్టుల్లో కేసులు వేసి



అనుకూలంగా జడ్జిమెంట్ లు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటున్నారు. 2022 లో 22ఏ లో ఉన్న కొంగరకుర్దు భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి.. దానికి సంబంధించిన అన్ని రికార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ ఎన్ క్యూ వెంచర్స్ అనే సంస్థలు ఇక్కడ భారీ వెంచర్లు వేశాయి.. 2022 తర్వాత ఇక్కడ జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో లే అవుట్ పర్మిషన్ ఎలా ఇచ్చారు.. హెచ్ఎండీఏ కమిషనర్ ఏం చేస్తున్నారని అన్నారు, కొంగరకుర్దు రైతులను రెండు నిర్మాణ సంస్థలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి రూ.5 వేల కోట్ల విలువైన 580 ఎకరాల భూమిని కొట్టేస్తున్నారు.. బందిపోటు దొంగలు కూడా ఇలా పగటి పూట దొంగతనం చేయరు. నమస్తే తెలంగాణ లో ఒక్క రోజు ఈ భూ మాఫియాపై వార్త వచ్చింది.. అది ఒక ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడి వెంచర్ .. వెనుక మరో ముఖ్య నాయకుడు ఉన్నాడు.. తెల్లారి నుంచి ఆ పేపర్ ల ఒక్క ముక్క కూడా రాయలేదు. నర్సమ్మ అనే రైతు భూమికి లక్ష్మీ అనే పేరుతో ఓ ఆర్ సీ తెచ్చుకున్నారు.. ఇలాంటి అక్రమాలు ఎన్నో కొంగరకుర్దులో జరిగాయి.. వెంటనే ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి బీఆర్ఎస్ పాలనలో కొన్ని ఇండ్లే బంగారం అయ్యాయని నేను చెప్పిన దానికి ఈ కొంగరకుర్దు భూములు కూడా సాక్ష్యంగా నిలుస్తున్నాయి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

# కేటీఆర్ పాస్ పోర్టు స్వాధీనం...

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:**ఫార్ములా–ఈ రేసు వ్యవహారంలో కీలక పరిమాణం చోటుచేసుకుంది. ఈ కేసులో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ) అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మాజీ మంత్రి, దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఇతర నిందితుల పాస్‌పోర్ట్‌లను తాత్కాలికంగా జప్తు చేయాలని కోర్టును కోరారు. దర్యాప్తు సంస్థ అభ్యర్థన మేరకు స్పందించిన ఏసీబీ కోర్టు, ఆ నలుగురు నిందితుల పాస్‌పోర్ట్‌లు తాత్కాలికంగా జప్తు చేయనున్నారు. ఇందులో భాగంగా వారి పాస్ పోర్టులు తాత్కాలికంగా సీజ్ చేయాలని ఆదేశిస్తూ హైదరాబాద్ రీజినల్ పాస్పోర్టు కార్యాలయానికి ఏసీబీ కోర్టు లేఖ రాసింది. ఈ పరిణామంతో ఫార్ములా–ఈ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీ=ూ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా–ఈ రేసు వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులను విదేశీ సంస్థలకు బదిలీ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ దర్యాప్తు ఆధారంగా 2024 డిసెంబరులో కేటీఆర్, అప్పటి పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందర్ కుమార్ తో పాటు హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఫార్ములా–ఈ ఆపరేషన్స్ ప్రతినిధి అల్బెర్టో లోంగోలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో ఏసీబీ అధికారులు ఇదివరకే నిందితులను విచారించి వారి స్టేట్మెంట్ నమోదు చేయడంతో పాటు కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చేశారు. అయితే తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితులు విదేశాలకు పారిపోకుండా లేదా ప్రయాణించకుండా వారిని అడ్డుకునేందుకు వారి పాస్‌పోర్ట్‌లను జప్తు చేసే అధికారం కేవలం ఆర్పీవోకు ఉంటుంది. కేసు తీవ్రత, మాజీ మంత్రితో పాటు ఐఏఎస్ అధికారి స్థాయిలలో ఉన్నవారు నిందితులుగా ఉండటంతో ూజదీ కోర్టు ద్వారా ఆర్పీవోకు లేఖ పంపించింది. దాంతో త్వరలో కేటీఆర్ తో పాటు మిగతా ముగ్గురు నిందితుల పాస్ పోర్టు తాత్కాలికంగా సీజ్ చేయనున్నారు. ఆర్పీవో నుంచి సమాచారం వచ్చాక కేటీఆర్ సహా మిగతా నిందితులు తమ పాస్ పోర్టులను సరెండర్ చేయాల్సి ఉంటుంది.ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఎలాంటి నిధుల దుర్వినియోగం ఆరోపణలపై కేటీఆర్ గతంలోనే స్పందించారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ స్థాయిలో నిలపడానికి, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకే ఫార్ములా–ఈ రేసును నిర్వహించామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కాంగ్రెస్ నేతల ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. అని విమర్శించారు. సంస్థ ఖాతాలోనే నిధులు ఉన్నాయని, లబ్ధిదారుడిగా ఛార్జిషీటులో ఎవరినీ చూపలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కోర్టులపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు.

# కొలిక్కి వచ్చిన వివేకా కేసు...

**హైదరాబాద్, సెప్టెంబర్29:**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో రోజుకో కొత్త మలుపు చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న కీలక నిందితుడు సునీల్ యాదవ్ సంచలన కామెంట్లతో విచారణాధికారులతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు, వెనుక ఉన్న కుట్ర కోణాలను తాను ఈడీ అధికారులతో పాటు బయటి ప్రపంచానికి కూడా వెల్లడిస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, లాభపడిన వ్యక్తుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ కేసు తీవ్రతను మరో స్థాయికి తీసుకెళ్లాయి.వివేకా హత్య ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభపడింది మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతి, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాత్రమేనని సునీల్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. అసలు సూత్రధారులను పక్కనపెట్టి తమ వంటి వారిని వేధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, విచారణ పారదర్శకంగా జరగాలంటే జగన్ , భారతిలను కూడా సీబీఐ, ఈడీ అధికారులు తక్షణమే విచారించాలని ఆయన బహిరంగంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం కంటే, కుట్రలో చురుగ్గా పాల్గొన్న సునీల్ యాదవ్ ఇలా తెగించి మాట్లాడటం కేసు గమనాన్ని మార్చేలా ఉంది.సునీల్ యాదవ్ చేసిన ఈ ఆరోపణలు దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా పలు అనుమానాలను,



ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. హత్య జరిగిన సమయం నుంచి నేటి వరకు లభ్యమైన ఆధారాలు, సాక్ష్యాలు ఒక వైపు వేళ్లు చూపిస్తున్నప్పటికీ.. దర్యాప్తు సంస్థలకు ఈ ప్రాథమిక అనుమానాలు ఎందుకు రావడం లేదనే చర్చ నడుస్తోంది. కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కీలక వ్యక్తుల సమీపానికి కూడా సీబీఐ అధికారులు వెళ్లేందుకు ఎందుకు సంకోచిస్తున్నారనే ప్రశ్నలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.దస్తగిరి, సునీల్ యాదవ్ కేవలం హత్యలో భాగం అయిన వారు. డబ్బుల కోసం ఆ పని చేసిన వారు. కానీ అసలు సూత్రధారులు , హత్యకు కారణమైన పెద్ద తలకాయలను విచారించకుండా, కేవలం క్షేత్రస్థాయిలో ఉన్న వారిపైనే దృష్టి సారిస్తే ఈ కేసు చిక్కుముడి ఎలా వీడుతుందనేది యక్షప్రశ్నగా మారింది. గత కొన్నేళ్లుగా సాగుతున్న ఈ హైప్రొఫైల్ హత్య కేసులో దస్తగిరి తరహాలోనే మరొక కీలక నిందితుడు బయటపడి నేరుగా మాజీ సీఎం కుటుంబాన్నే నిలదీయడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. సునీల్ యాదవ్ లేవనెత్తిన ఈ డిమాండ్లపై సీబీఐ, ఈడీ అధికారులు ఏ రకంగా స్పందిస్తారో, విచారణ ప్రక్రియను ఏ మలుపు తిప్పుతారో వేచి చూడాల్సి ఉంది.

# సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తున్న రియల్ ఎస్టేట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:**ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ కు హైదరాబాద్ నగరం ఆతిథ్యమిచ్చి సరికొత్త రికార్డు సృష్టించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సు భారతదేశంలో జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2026 సెప్టెంబర్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్ సహా ప్రపంచవ్యాప్తంగా 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, డెవలపర్లు , గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హాజరయ్యారు.ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే ఊహించని మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలు , అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రాప్‌టెక్ , డీప్‌టెక్, సుస్థిర పర్యావరణ అభివృద్ధి వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం




కాకుండా.. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు ప్రధాన విభాగాలు ఒకే వేదికపై కొలువుదీరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ చారిత్రాత్మక వేదికపై నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్–ఇండియా ఛైర్మన్ సుమంత్ రెడ్డి ప్రస్తుతం భారతదేశానికి చెందిన డెవలపర్లు, రియల్టీ నిపుణులు ,మౌలిక వసతుల ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంటున్నాయని అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఐఆర్ఈసీ సదస్సు భారతీయ రియల్ ఎస్టేట్ సత్వర పురోగతిని, మన దేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటిచెప్పేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ×=జుజ 2026 ఛైర్ శైలేందర్ సింగ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సరికొత్త ఆవిష్కరణలు, అంతర్జాతీయ పెట్టుబడులతో భారతదేశాన్ని అనుసంధానించే అత్యుత్తమ గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు విజయవంతంగా ముగియడంతో అంతర్జాతీయ మ్యాప్‌లో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు మరోస్థాయికి చేరడమే కాకుండా, రాబోయే రోజుల్లో భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోకి, ముఖ్యంగా తెలంగాణ ఇన్‌ఫ్రా విభాగానికి వందలాది కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పారేందుకు మార్గం సుగమమైందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాహుల్ గాంధీని దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారు

## రాహుల్ గాంధీ కాదు ఆయన జేజమ్మ దిగి వచ్చిన మోడీ గారిని ఢీకొట్ట లేరు: మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 29:** రాహుల్ గాంధీని దేశ ప్రజలు తూ.. అనిఅసహ్యించుకుంటున్నారు.రాహుల్ గాంధీ కాదు ఆయన జేజమ్మ దిగి వచ్చిన మోడీ గారిని ఢీకొట్ట లేరని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.మంగళవారం ఎంపీ ధర్మపురి అరవింద్, బిజెఎల్పి నాయకుడు మహేశ్వర్ రెడ్డి,రితేష్ రాథోడ్ తో కలిసి ఢిల్లీ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల సమస్యలను ప్రస్తావించి ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైంది. అసహనంతో అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ ప్రపంచమంతా తిరుగుతూ భారతజాతి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడుతున్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థని అపహాస్యం చేసి దిగజారేలా వ్యవహరిస్తున్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రజలు తూ.. అని అసహ్యించుకుంటున్నారు. అయినా ఆయనలో ఎలాంటి మార్పు రావడం లేదు. సరిగ్గా రెండేళ్ల క్రితం ఓటర్ జాబితాను సరిచేయాలని డిమాండ్ చేసిందే రాహుల్ గాంధీ. స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ అనేది కొత్తది కాదు, నిరంతర ప్రక్రియ.స్వతంత్రం వచ్చిన తర్వాత పది సార్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ జరిగింది.చివరి సారిగా 2021లో జరిగింది. దేశంలో అనేక కమిటీలు ఎన్నికల సంస్కరణల కోసం వేయబడ్డాయి.1975లో జస్టిస్ తర్కొండే కమిటీ,1980 లో పార్లమెంటు స్టాండింగ్ కమిటీ,1990లో దినేష్ గోస్వామి కమిటీ,జస్టిస్ జీవన్ రెడ్డి కమిటీలు అనేక సిఫార్సులు చేశాయి.1952 మొదటి ఎలక్షన్ నుంచి ఇప్పటివరకు అనేక ఎన్నికల సంస్కరణలు వచ్చాయి.. అందులో భాగమే ఈవీఎంలు కూడా.వజఎ లను మొట్టమొదటిగా తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని ఒకపక్క గొప్పగా చెప్తారు.. మరోపక్క వజఎ మీద ఆరోపణలు చేస్తారు. 2017 లో వివి పాడ్ తీసుకు వచ్చింది నరేంద్ర మోదీ గారు.గెలిస్తే ఒక పాట ఓడిపోతే మరొక పాట పాడటం కాంగ్రెస్ అలవాటు.సర్ ప్రక్రియ తర్వాత తమిళనాడులో విజయ్ గెలిచారు. కేరళలో గెలిచింది కాంగ్రెస్ పార్టీ. 2024 పార్లమెంటు ఎన్నికల్లో మేము అబ్ కీ బార్ చార్ సౌ పార్ అని ఓట్లకి వెళ్ళాము.. నిజంగానే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయగలిగితే 400 సీట్లు తెచ్చుకొనే వాళ్ళం కదా ? బీజేపీ 240 సీట్లు మాత్రమే వచ్చాయి. అప్పుడు బీజేపీ పని అయిపోయింది అన్నారు.కానీ 2026లో.. ఏ సర్వే చూసినా మోడీ గారిని దేశంలో ఎవరూ ఢీకొట్టే పరిస్థితి లేదు. రాహుల్ గాంధీ కాదు ఆయన జేజమ్మ దిగి వచ్చిన మోడీ గారిని ఢీకొట్ట లేరు అనే భావన వచ్చింది.మోడీ గారు వచ్చిన తర్వాతనే ప్రపంచ చిత్రపటం మీద భారత జాతీయ పతాక రెపరెపలాడుతుంది. రెండు లక్షల కోట్లు మాత్రమే క్యాపిటల్ ఎక్స్పెండిచర్ ఉన్న దేశంలో 12 లక్షల కోట్ల రూపాయల క్యాపిటల్ ఎక్స్పెండిచర్ ఖర్చు చేయగలుగుతున్నాము జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు..ఎస్ ఐ ఆర్ ద్వారా చనిపోయిన వారి ఓట్లను తొలగించడం తప్పా? షిఫ్టింగ్ ఆఫ్ ఓట్లను చేయడం తప్పా ? ఎన్నికల్లో ఊర్లలో 90 నుంచి 92% ఓట్లు పోలవుతాయి. కానీ పట్టణాల్లో ఎందుకు జరగడం లేదు అంటే వాళ్ళకి రెండు చోట్ల ఓట్లు ఉండడం కూడా ఒక కారణం.మొన్న జరిగిన ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంటులో పోలైన ఓట్లు 52 శాతం. ఎక్కువ శాతం కాకపోవడానికి కారణం ఊర్లలో ఓటు ఉంటది, పట్టణంలో ఓటు ఉంటది, ఏపీలో ఓటు ఉంటుంది.. హైదరాబాదులో ఉంటుంది. గుజరాత్ లో ఉంటుంది మల్కాజిగిరిలో ఉంటుంది. చనిపోయిన వారు, షిఫ్ట్ అయిన వారు, రెండు దిక్కుల ఓట్లు ఉన్న వారిని మార్చి ఒక మనిషికి ఒకే దగ్గర ఓటు ఉండాలి అనే నిబంధన తీసుకురావడం తప్పా ? అని ప్రశ్నించారు. చరిత్రలో ఎలక్షన్ కమిషన్ ను అత్యధికంగా మిస్ యూస్ చేసిన పార్టీ కాంగ్రెస్.1975లో ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది కాంగ్రెస్ పార్టీ. హెరాల్డ్ కేసులో సోనియాగాంధీని కాపాడిన ఎమ్మెస్ గిల్ కి కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది మీరు. దొంగలు మీరు. అనేక తప్పులు చేసింది మీరు. తప్పులను సరి చేస్తుంటే అక్కసుతో మాట్లాడుతున్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని, దేశ ప్రజలను, కష్టాన్ని నమ్ముకుంది.. దేశాన్ని అభివృద్ధి చేస్తుంది. దేశం ఫస్ట్.. తర్వాతనే పార్టీ.. ఆ తర్వాతనే వ్యక్తి, ఇదే మా సిద్ధాంతం. మావి పవర్ ఓరియెంటెడ్ పాలిటిక్స్ కావు పీపుల్ ఓరియెంటెడ్ పాలిటిక్స్. కాంగ్రెస్ చేస్తున్న పిచ్చి పనులకు ప్రజలే కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరిస్తూ.. చౌకబారు ప్రయత్నాలు మానుకొని.. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రతిపక్ష పార్టీగా పేరు తెచ్చుకోవాలని సూచిస్తున్నాను.ఓటు చోరీ పేరుతో బీహార్లో ఎన్నికలకు పోతే ఆ రాష్ట్రంలో కాంగ్రెస్, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు కూడా తుడిచి పెట్టుకొని పోయాయి. ఇదే నినాదంతో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకొని పోతుంది. కాంగ్రెస్ ముక్త భారత్ అనేది మా మోడీ కల.. కానీ దానిని రాహుల్ గాంధీ నిజం చేయబోతున్నారన్నారు.

# అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా: కొండా సురేఖ

**నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో కొట్టిస్తానన్న కొండా సురేఖ**

**వరంగల్‌లో ప్రతిపక్ష నేతలకు, పార్టీలోని కొందరికి హెచ్చరిక**

**ప్రతిపక్ష నేతలు గాల్లో కత్తులు తిప్పుతున్నారంటూ వ్యాఖ్య**

**కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు పక్కనపెట్టాలని నేతలకు సూచన**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు. కొంతమంది నేతల తీరుపై కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తాం. ఒక్కో మహిళ నలుగురిని కొడుతుంది, జాగ్రత్త. ప్రతిపక్ష నేతలు గాలిలో కత్తులు తిప్పుతున్నారు" అంటూ ఆమె ధ్వజమెత్తారు. కొందరు నేతలు తమ హద్దులు మీరుతున్నారని, అలాంటి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీ అంతర్గత పరిణామాలపైనా ఆమె స్పందించారు. కాంగ్రెస్ నేతలంతా విభేదాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఐక్యంగా ఉంటేనే పార్టీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆమె సూచించారు.

# అధికారంలో లేకున్నా తగ్గని జోరు..

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా ఇంకా బలంగానే ఉందని సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో బీఆర్ఎస్‌కు నిధులు పెరగడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.టీడీపీకి అత్యధికంగా ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి విరాళం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం (టీడీపీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)లకు అందిన విరాళాలు గత ఆర్థిక సంవత్సరంలో తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా అధికారంలోకి వచ్చినప్పటికీ టీడీపీకి విరాళాలు తగ్గగా, ప్రతిపక్ష హోదాలో ఉన్న వైసీపీకి అందిన విరాళాల్లో భారీ పతనం నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, రూ. 20 వేలకు మించి స్వీకరించిన విరాళాల వివరాలను ఆయా పార్టీలు భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నివేదించాయి.ఈ నివేదికల ప్రకారం, 2025-26లో వైసీపీకి కేవలం రూ. 24.31 కోట్ల విరాళాలు మాత్రమే అందాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఈ మొత్తం రూ. 140.04 కోట్లుగా ఉండటం గమనార్హం. అంటే, వైసీపీకి అందిన విరాళాలు సుమారు 82 శాతం మేర క్షీణించాయి. మరోవైపు, అధికార టీడీపీకి రూ. 58.25 కోట్ల విరాళాలు రాగా, అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ. 83.03 కోట్లుగా ఉంది. అధికారంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి అందిన విరాళాలు కూడా దాదాపు 30 శాతం మేర తగ్గుముఖం పట్టాయి

# కన్నయ్య, జాఖడ్‌లకు రాహుల్ ప్రశ్నలు

**ఎన్నికల వ్యూహంపై వివరణ కోరిన నాయకత్వం**

**దీపాంశు షోకీన్ అంశంపైనా చర్చ**

**మూడు పదవులు దక్కించుకున్న ఏబీవీపీ**

**స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఉపాధ్యక్షుడైన షోకీన్**



**ఢిల్లీ :** ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ ఎదుర్కొన్న పరాజయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరా తీశారు. ఎన్నికల్లో గెలుపు అంచనాలతో బరిలోకి దిగిన ఎన్ఎస్‌యూఐ ఒక్క కేంద్ర పదవినీ దక్కించుకోకపోవడంతో పార్టీ నాయకత్వం దీనిపై సమీక్ష చేపట్టింది. ఈ క్రమంలో ఎన్ఎస్‌యూఐ ఇన్‌ఛార్జ్ కన్నయ్య కుమార్, జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖడ్‌లతో రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. సమావేశంలో కన్నయ్య కుమార్, వినోద్ జాఖడ్‌లను రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు అడిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా అధ్యక్ష పదవికి ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి చివరి వరకు గట్టి పోటీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. 'అధ్యక్ష పదవిని గెలిచేందుకు చాలా దగ్గరగా వచ్చాం. తర్వాత ఏం జరిగింది?' అని ఆయన ప్రశ్నించినట్లు వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహం వంటి అంశాలపై కూడా రాహుల్ గాంధీ వివరాలు అడిగినట్లు తెలుస్తోంది. అభ్యర్థులకు టికెట్ల కేటాయింపు సమయంలో కన్నయ్య కుమార్ బాధ్యత తీసుకున్నారని కేసీ వేణుగోపాల్ ప్రస్తావించినట్లు సమాచారం. ఎన్నికల ముందు ఉన్న అంచనాలకు భిన్నంగా ఫలితాలు ఎందుకు వచ్చాయనే దానిపై ఆయన వివరణ కోరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.డీయూఎస్‌యూ కేంద్ర ప్యానెల్‌లో నాలుగు పదవులు ఉన్నాయి. అధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి పదవులను ఏబీవీపీ గెలుచుకుంది. ఉపాధ్యక్ష పదవిని స్వతంత్ర అభ్యర్థి దీపాంశు షోకీన్ గెలుచుకున్నారు. ఎన్ఎస్‌యూఐ ఒక్క పదవినీ దక్కించుకోలేకపోయింది. మాజీ ఎన్ఎస్‌యూఐ సభ్యుడు దీపాంశు షోకీన్ స్వతంత్రంగా పోటీ చేసి ఉపాధ్యక్ష పదవిని గెలవడం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. 2023, 2024 డీయూఎస్‌యూ ఎన్నికల్లో షోకీన్ ఎన్ఎస్‌యూఐ తరఫున ప్రచారం చేశారు. ఈసారి టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయన 30,615 ఓట్లు సాధించి ఏబీవీపీ అభ్యర్థిపై 13,705 ఓట్ల భారీ తేడాతో గెలిచారు. ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి 4,313 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. షోకీన్‌ను పార్టీలో ఎందుకు కొనసాగించలేకపోయారని రాహుల్ గాంధీ ప్రశ్నించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన పెట్టిన కొన్ని షరతులు ఆమోదయోగ్యంగా లేవని కన్నయ్య కుమార్, జాఖడ్ వివరించినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారాన్ని నిర్వహించిన తీరుపై రాహుల్ సంతృప్తి చెందలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. యువతతో మరింతగా మమేకం కావడానికి కాంగ్రెస్ ఇటీవల పలు కార్యక్రమాలు చేపడుతోంది. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో 'ఛాత్రోన్ కీ గూంజ్' పేరుతో విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ నగరాల్లో యువతతో సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీయూఎస్‌యూ ఫలితం పార్టీ యువజన విభాగం బలంపై చర్చకు దారితీసినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా జెన్-జీ యువత రాజకీయ అంశాలపై చూపుతున్న ఆసక్తి, విద్యార్థి ఉద్యమాలపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.డీయూఎస్‌యూ అధ్యక్ష పదవిలో ఏబీవీపీకి చెందిన యశ్ దబాస్ 24,576 ఓట్లు సాధించగా, ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి విజయ్ శంకర్ మీనా 22,523 ఓట్లు పొందారు. దీంతో 2,053 ఓట్ల తేడాతో దబాస్ విజయం సాధించారు. ఈ ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్‌యూఐ ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపిక, సంస్థాగత బలం వంటి అంశాలను కాంగ్రెస్ నాయకత్వం సమీక్షిస్తున్నట్లు సమాచారం.

## వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

- మొదటి పేజీ తరువాయి

బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఖర్గే హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయడం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా అద్దంకి దయాకర్ ప్రస్తావించారు. 'ఢిల్లీలో పెద్ద మోదీ.. గల్లీలో చిన్న మోదీ కేసీఆర్' సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఖర్గేపై దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. కాగా, దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

## ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలు

- మొదటి పేజీ తరువాయి

సానుకూల ఫలితాలు వస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ సమావేశం అనంతరం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ స్పందించి.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. మరోవైపు.. 44 కిలో మీటర్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 35 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను 2028 జూన్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించారు. మట్టి, కాంక్రీట్, పునాదుల పరీక్షలు తుది దశకు చేరాయి. ఐఐటీ బాంబే, ఏఎఫ్ఆర్‌వై ఇండియా ఆధ్వర్యంలో ఫలితాల విశ్లేషణ జరుగుతోంది. భద్రత, నాణ్యత విషయంలో రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఉత్తర, దక్షిణ భారతదేశంపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలతో వివాదం

- మొదటి పేజీ తరువాయి

స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు."రాహుల్ గాంధీ సూచనల మేరకు, హిందువులను విభజించడానికి కొత్త మార్గం కనుగొనే ప్రయత్నంలో భాగంగానే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు" అని ప్రదీప్ భండారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని 'ఆధునిక ముస్లిం లీగ్ కాంగ్రెస్' అని అభివర్ణించిన ఆయన, రాముడు, శివుడి అనుచరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఫలించవని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక మతపరమైన, ఆలయ సంబంధిత కార్యక్రమాలను వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. "సోమనాథ్ ఆలయ నిర్మాణాన్ని, కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించిన విషయం దేశం మరిచిపోలేదు. 2018లో 'హర హర మహాదేవ్' అని నినదించినందుకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను సస్పెండ్ చేసింది" అని భండారీ ఆరోపించారు. బీజేపీ నేతలు 'హర హర మహాదేవ్' అని నినదించరన్న రేవంత్ వాదనను ఆయన తోసిపుచ్చారు. "ప్రధాని మోదీ 'జై శ్రీరామ్'తో పాటు 'హర హర మహాదేవ్' అని కూడా నినదించే ఏకైక ప్రధానమంత్రి. లంకకు వెళ్లే ముందు శ్రీరాముడు స్వయంగా మహాదేవుడికి పూజలు చేశాడని రామాయణంలోని లంకాకాండలో ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేవారికి ఈ విషయం కూడా తెలియదు" అని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తంగా రేవంత్ వ్యాఖ్యలు బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి.

## నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా..

- మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌పై మోపుతున్నారని విమర్శించారు. ఇలా చేస్తూ బీఆర్ఎస్‌కు గోతులు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఓ అవినీతి వ్యక్తిని విమర్శిస్తే కొన్ని గంటల్లోనే సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. అలాంటిది ఇప్పుడు అదే వ్యక్తితో కలిసి ఉంటూ, కేసీఆర్ తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని బహిరంగంగా వ్యాఖ్యానించడం పార్టీ వ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు. పార్టీ అధినేతను, ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బహిరంగంగా తప్పుబట్టడం ఏంటని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన అనుమతులు, ఆంధ్రా స్నేహితులకు ఇచ్చిన ప్రయోజనాలు, క్విడ్ ప్రో కో వ్యవహారాలతో బీఆర్ఎస్‌ను పాతాళంలోకి నెట్టింది మీరే అంటూ కేటీఆర్‌పై కవిత ఆరోపణలు చేశారు. ఇటీవల బీఆర్ఎస్ సమావేశంలో ఓ రైతు ఫోన్‌లో మాట్లాడుతుంటే ఆయన భార్యను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. సాయం కోరుతూ వచ్చిన మహిళతోనూ అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు. గణేశ్ నిమజ్జనోత్సవంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎంతమందిని బతిమాలుకున్నారో గణేశుడికి, వారి అంతరాత్మకు తెలుసని కవిత వ్యాఖ్యానించారు. తాను విషనాగుల మాటలు విని మాట్లాడనని, నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడతానని స్పష్టం చేశారు. తనతో పెట్టుకోవద్దని హెచ్చరిక జారీ చేశారు.

## 'ప్రతిపక్షాలు విచ్ఛిన్నకర రాజకీయాలు మానుకోండి'

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గడిచిన 33 నెలలుగా తెలంగాణలో ప్రజాపాలన సాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం రైతాంగం, చేనేత-కార్మికులు, విద్యార్థుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతిపక్షాల కుళ్ళ రాజకీయం: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి విచ్ఛిన్నకర విధానాలను అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వర్షాలు పడకపోయినా, ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడినా, సంక్షేమ పథకాలపై కోర్టు స్టే వచ్చినా సంతోషపడే నీచమైన రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్ ది అని విమర్శించారు.వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు అందరూ కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాల్సి ఉండగా, ప్రతిపక్షాలు దానిపై కూడా చవకబారు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రభుత్వం పూజలు చేస్తూ పాజిటివ్‌గా ముందుకు వెళ్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం నెగిటివ్ ఆలోచనలతో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రతిపక్షాలకు జ్ఞానోదయం కలిగించేలా, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ముఖ్యమంత్రి సిరిసిల్ల వేదిక నుంచే ఒక బలమైన సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు. సీఎం రాకతో బీఆర్ఎస్ పార్టీలో భవిష్యత్తు ఆందోళన స్పష్టంగా కనిపిస్తోందన్నారు.పన్నుల భారం లేకుండా సంక్షేమ ఫలాలు:విద్యుత్ ఛార్జీలు కానీ, ఇతర ఏ విధమైన పన్నుల భారం ప్రజలపై వేయకుండానే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. విధ్వంసకర రాజకీయాలు స్వస్తి చెప్పి, బాధ్యతగల ప్రతిపక్షంగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తమ ప్రవర్తనను మార్చుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ "ఛలో సిరిసిల్ల" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడించారు.

# పొంగులేటి పై చర్యలకు సిద్ధమేనా..?



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతలు చేపట్టిన ఆందోళన చర్చనీయాంశమైంది. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన ఈడీ విచారణపై ఆరా తీస్తామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున ఈడీ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించారు. రెండేళ్ల క్రితం జరిగిన సోదాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు తమకు చెప్పాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం ఉదయం ఈడీ కార్యాలయం బయట బీఆర్ఎస్ నేతలు బైఠాయించి నినాదాలు చేస్తుండటంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొని పోలీసుల తీరుపై వాగ్వాదానికి దిగారు. అయితే, ఆ తర్వాత పోలీసుల అనుమతితో ఒక ప్రతినిధి బృందం ఈడీ అధికారులను కలిసే అవకాశం కల్పించారు. అయినా హడావుడి కోసం రోడ్డుపై బైఠాయించి ధర్నాచేసారు. కాంగ్రెస్ మంత్రులకు ఒక రకమైన న్యాయం, ప్రతిపక్ష నేతలకు మరో రకమైన న్యాయం జరుగుతోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ లో విమర్శలు చేశారు. చట్టబద్ధంగా నడిచే కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరులో జోక్యం చేసుకునే హక్కు ఏ రాజకీయ పార్టీకి ఉండదు. దర్యాప్తు ఏ దశలో ఉందనే అంశాలను బహిర్గతం చేయాల్సిన బాధ్యత ఈడీకి ఉండదు. కానీ, కేవలం రాజకీయంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో, తాము చెప్పినట్టుగానే దర్యాప్తు సంస్థలు పనిచేయాలని బీఆర్ఎస్ నేతలు ఒత్తిడి తెస్తుండటం విచిత్రంగా ఉందన్న వాదన వినిపిస్తోంది. ఒకవైపు సొంత పార్టీ నేతలు ఎదుర్కొంటున్న కేసుల విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలను తప్పుపట్టిన గులాబీ నేతలు, ఇప్పుడు ఇతర పార్టీల నేతల విషయంలో తామే జ్యుడీషియరీగా మారిపోయి తీర్పులు చెప్పాలని చూస్తున్నారని అంటున్నారు.

# ట్రాఫిక్ చలాన్ల వసూలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఈ-చలాన్లను కరెంట్ బిల్లులో కలిపేయాలని సూచన**
**దేశవ్యాప్తంగా రూ.45 వేల కోట్ల చలాన్లు పెండింగ్**
**చలాన్లు కట్టనివారికి ఆర్సీ రెన్యువల్ నిలిపివేయాలని సలహా**



ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారుల నుంచి ఈ-చలాన్ల వసూలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. పేరుకుపోయిన చలానాల మొత్తాన్ని వాహనదారుల విద్యుత్ బిల్లులకు జోడించి వసూలు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. దేశంలో ప్రస్తుతం అనుసరిస్తున్న సంప్రదాయ పద్ధతుల ద్వారా వసూళ్లు చేయడం కష్టమని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో దాదాపు రూ.45 వేల కోట్ల విలువైన ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే వసూలైనట్లు సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఈ భారీ బకాయిలపై జస్టిస్ పార్థివాలాతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ.. “ఒకే మార్గంలో పయనిస్తామంటే ఈ దేశంలో సాధ్యం కాదు. ఈ-చలాన్ల మొత్తాన్ని విద్యుత్ బిల్లులతో అనుసంధానించండి” అని వ్యాఖ్యానించింది. చలాన్లు చెల్లించని వాహనదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోర్టు సూచించింది. అటువంటి వారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) పునరుద్ధరణను నిలిపివేయడం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీని నిరాకరించడం వంటి చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. బకాయిల వసూలు కోసం అధికారులు వినూత్నమైన, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



హైదరాబాద్: రేవంత్ రెడ్డి దేవుళ్ల పై చేసిన వ్యాఖ్యలు హిందూ ధర్మానికి అవమానమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు అన్నారు. గతంలో కూడా తాగేవాళ్ల కు ఒక దేవుడు అని అవమాన కరంగా మాట్లాడారు . ఖైరతా బాద్ ఎన్నికల దృష్టి తో ముస్లింల ఓటు బ్యాంకు కోసం చేస్తున్న వ్యాఖ్యలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

# పాస్ పోస్టు జప్తు వార్తలు అవాస్తవం

**కేటీఆర్ న్యాయవాదులు**

**హైదరాబాద్:** కేటీఆర్ పాస్పోర్ట్ సీజ్ చేశారని పత్రికల్లో వస్తున్న వార్తలు అవాస్తవని న్యాయవాదులు అంటున్నారు. ఏసీబీ అధికారులు పాస్పోర్ట్ ప్రొటెక్షన్ కావాలని మెమో మాత్రమే ఫైల్ చేశారు. కేటీఆర్ కౌన్సిల్ తరపున మాకు ఇంకా నోటీసులు కూడా రాలేదు. నోటీసులు వచ్చాక కౌంటర్ ఫైల్ చేసి మా వాదనలు వినిపిస్తాం. ఆ తర్వాత కోర్టు పాస్పోర్ట్ను ప్రొడ్యూస్ చేయమని చెప్పొచ్చు లేదా ఆ పిటిషన్ను డిస్మిస్ చేయొచ్చు. ఆ కోర్టు ఆదేశాలు రాకముందే కేటీఆర్ పాస్పోర్ట్ను ప్రొటెక్ట్ చేయమని ఏసీబీ అధికారులు చెప్పారని పత్రికల్లో అవాస్తవాలు రాస్తున్నరని - అడ్వకేట్ జక్కుల లక్ష్మణ్ వివరణ ఇచ్చారు.

# సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు కీలక నేతలతో రేవంత్‌రెడ్డి..

**ఇంటర్నెట్ డెస్క్:** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నేతలతో భేటీ అయ్యారు. రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో అర్థవంతమైన చర్చలు జరిపినట్లు రేవంత్‌రెడ్డి సోషల్ మీడియాలో తెలిపారు. తెలంగాణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అయితే సీడబ్ల్యూసీ సమావేశంలో దేశానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల జాబితాల అంశంతో పాటు దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన వ్యూహాలపైనా చర్చించే అవకాశం ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

# పాదయాత్రల పేరుతో రాజకీయ నాటకాలకు చరమగీతం పాడాలి

**చీకటి వెలుగు నల్లగొండ:** పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్ యాదవ్ అన్నారు. ప్రజలు ఒక్కసారి కాదు.. ఎన్నోసార్లు అవకాశాలు ఇచ్చారని, పదవులు పొందిన వారు ఆ అవకాశాలను ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతవరకు వినియోగించారో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గంధంవారి గూడెం రోడ్డులో వినాయక చవితి సందర్భంగా తాత్కాలికంగా నిలిపివేసిన రోడ్డు పనులను తిరిగి ప్రారంభించిన సందర్భంగా వజ్జ రమేష్ యాదవ్ మాట్లాడారు. ప్రజలను ఆకట్టుకునేందుకు పాదయాత్రలు, రాజకీయ ప్రచారాలు చేయడం కంటే పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులే నాయకుల పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారికి సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు కౌన్సిలర్ వంటి పలు పదవులను ప్రజలు అప్పగించారని, ఇన్ని అవకాశాలు లభించిన తర్వాత ప్రజల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం వారు చేసిన పనులను ప్రజలే బేరీజు వేసుకోవాలని అన్నారు. పదవులు పొందిన తర్వాత అభివృద్ధి పనుల కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రస్తుతం మరోసారి ప్రజల్లోకి వచ్చి జరుగుతున్న పనులను ఆపటానికే రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని, గతంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన పనులపై సమాధానం చెప్పాలని అన్నారు.

**అభివృద్ధి పనులే పనితీరుకు నిదర్శనం**

ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సంతోషిణి రమేష్ తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, మేయర్ బుర్ర చైతన్య శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8, 9, 10వ డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందన్నారు. రోడ్లు, వీధి దీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టామని, ఇందులో భాగంగా దాదాపు 60 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని





చెప్పారు. 8వ డివిజన్‌లో సుమారు 10 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని వివరించారు.

**పేదల సొంతింటి కల సాకారం**

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో భాగంగా ప్రత్యేక కోటా కింద మంజూరైన 9 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేయించి అర్హులైన లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన 30 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు, గృహ నిర్మాణం, రహదారుల అభివృద్ధి పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల అలివేలు జానయ్య, డాక్టర్ అంజిబాబు, గుంజ కిషోర్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో రోడ్ల దుస్థితిపై బీజేపీ నేతల చలో కలెక్టరేట్



నల్గొండ పట్టణంలోని 7, 8, 9, 10 డివిజన్లలో రోడ్ల దుస్థితిపై బీజేపీ నేతలు ఆందోళన చేపట్టారు. బీజేపీ పోటీ చేసిన నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నద్దివారి గూడెం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. గంధంవారి గూడెం మెయిన్ రోడ్ నుంచి అక్కలై గూడెం, గంధంవారి గూడెం నుంచి నద్దివారి గూడెం, లాలై గూడెం, చింతభావి గూడెం వరకు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రకు 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్‌తో పాటు 7, 8, 9, 10 డివిజన్లకు చెందిన ప్రజలు, బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులు కందుల శ్రీను, పర్వతం శరత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్రను పోలీసులు మధ్యలో అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర



చేపట్టామని తెలిపారు. రోడ్ల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి వంటి మౌలిక వసతుల పరిస్థితి అధ్వానంగా ఉందని ఆయన ఆరోపించారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా ఉన్న స్థానిక మంత్రి ఈ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. అనంతరం 7, 8, 9, 10 డివిజన్ల రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు.

# రాష్ట్రవ్యాప్తంగా 3.48 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు ఉచిత పంపిణీ

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**చీకటి వెలుగునల్లగొండ :** రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడికి నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 3.48 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. రాష్ట్రంలో కోటి 6 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86,960 రేషన్ కార్డులు ఉండగా, 2025 జనవరి నుంచి ఇప్పటివరకు 1,01,688 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో స్మార్ట్ రేషన్ కార్డుల సంఖ్య 1,00,526కు చేరిందన్నారు. గతంలో 2.56 లక్షల మందికి రేషన్ బియ్యం అందించగా, అదనంగా 42 వేల మందిని లబ్ధిదారులుగా చేర్చి ప్రస్తుతం 2,98,590 మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

**సాగునీటి ప్రాజెక్టులకు వేగం**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలపై మంత్రి మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడటంతోపాటు వచ్చే వేసవిలోనూ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గత ప్రభుత్వం రూ.878 కోట్లతో ఆరు ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.175 కోట్లు మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. దున్నపోతులగండి, బత్తలపాలెం, కేశవాపురం, వీర్లపాలెం, నెల్లికల్ తదితర ఎత్తిపోతల పథకాలను తమ హయాంలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. బ్రాహ్మణవెల్లెంల, ఉదయసముద్రం, ఐటీపాముల



పథకాలను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. నక్కలగండి, డిండి ప్రాజెక్టులను సైతం పూర్తి చేస్తామన్నారు.

**మిర్యాలగూడ అభివృద్ధికి హామీలు**

మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం మంజూరు చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన యువభారత సమగ్ర నివాస పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రతిపాదిత పైవంతెనకు సంబంధించిన దస్త్రాన్ని త్వరగా పరిష్కరిస్తామని, బస్టాండ్‌ను ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుంచి సాగునీటి విడుదలపై ఎల్‌నినో ప్రభావం ఉందన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడటంతోపాటు చెరువులను నింపి హైదరాబాద్ వరకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతోపాటు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని, అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడలో జాతీయ సాగునీటి పథకం స్థలంలో తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, యాదాద్రి తాప విద్యుత్ కేంద్రం నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**రేషన్ పంపిణీపై పర్యవేక్షణ**

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయడంతోపాటు కొత్త లబ్ధిదారులను కార్డుల్లో చేర్చిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారుడికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుతో బియ్యం తీసుకున్న వివరాలను నమోదు చేయడంతోపాటు లబ్ధిదారుల పూర్తి వివరాలను పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభాకు 1,01,688 స్మార్ట్ రేషన్ కార్డులు అందించామని, రూ.11 కోట్ల సబ్సిడీతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సుధ, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతినాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# ‘సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అరెస్టు చేయాలి’

**దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ డిమాండ్ । నల్ల రిబ్బన్లతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

**చీకటి వెలుగు నల్లగొండ:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి, తక్షణమే అరెస్టు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సామాన్య ఓటర్లను జాబితా నుంచి తొలగించి భాజపాకు రాజకీయ ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం



వ్యవహరిస్తోందని విమర్శించారు. గత ఐదేళ్లుగా రాహుల్‌గాంధీ ‘ఓటు చోరీ’ అంశాన్ని ప్రస్తావిస్తున్నారని, పేదలు, సామాన్యుల ఓట్లను పెద్దఎత్తున తొలగించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని పేర్కొంటూ, దీనిపై ప్రధాని మోదీ పార్లమెంట్‌లో దేశ ప్రజలకు క్షమాపణ



చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు చామల శ్రీనివాస్, ఇతర విభాగాల జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేశ్, బోడ స్వామి, ఎండీ ముంతాజ్ అలీ, లింగాల వెంకన్న, దొండ రమేశ్, గుడిపాటి లక్ష్మీనారాయణ, వేమన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, వెంకటయ్య యాదవ్, గాథగొని కొండయ్య, ఎడ్ల ప్రవీణ్, చింత ధనుంజయ్, అన్నబోయిన సుధాకర్, మేకల రాజేందర్‌రెడ్డి, ఏళ్ల రవీందర్‌రెడ్డి, రాఘవరెడ్డి, శామ్‌సుందర్‌రెడ్డి, ఈద శేఖర్, చింత యాదగిరి, హరికృష్ణ, పగడాల లింగయ్య, చర్లపెల్లి గౌతమ్, పగిల్ల రాజు, వేముల గోపీనాథ్, నరేందర్, ఉగ్గిడి శ్రీను, అశోక్, మిట్టపల్లి నాగరాజ్, ఆకటి సైదులు, బాలకృష్ణ, రాంబాబు నాయుడు, మధు ప్రసాద్, పన్నాల రాఘవరెడ్డి, గాయం శామ్‌సుందర్‌రెడ్డి, వావిల్ల దేవదాస్, మానుపటి రమేశ్, ఎండీ అజీజ్, గణేశ్, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **KANDI SURYA NARAYANA,** Printed at Parthasarathi Offset Printers, Prakasham Bazar, Nalgoda - 508 001, T.G
Editor : **KANDI SURYA NARAYANA,** D.No. 5-6-109/B1, Bottuguda Nalgonda-508 001, T.G. Cell : 98480 52327, , **Email : cheekatiVelunewsdaily@gmail.com**